విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రూప్ ఎన్‌రోల్‌మెంటఖ రేషియో ద్వారా బడి ఈడు పిల్లలు బండి బయట ఉన్న వారి వివరాలను బుధవారం మొవ్వ మండల విద్యాశాఖ అధికారి నారేపాలెం శివశంకర్‌రావు సచివాలయాలలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నుంచి వివరాలు సేకరించారు. ఆయన కూచిపూడి, పెదపూడి, మొవ్వ, చినముత్తేవి, నిడుమోలు సచివాలయాలలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుయేషన్ అసిస్టెంట్ లో ద్వారాపలు వివరాలను సేకరించారు. కూచిపూడి సచివాలయ పరిధి లోగలబార్లపూడి లలో శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలతో పాటు నాలుగు ఎలిమెంటరీ పాఠశాలలో మొత్తం 457 మంది విద్యార్థులు, 26 మంది వాలంటీర్లు ఉన్నట్లు నమోదు చేసుకున్నారు. అలాగే బడి బయట బడి ఈడు పిల్లలు ఎవరూ లేరని ,18 సంవత్సరాల నిండి చదువు ఆపేసిన విద్యార్థులు నలుగురైదుగురు ఉన్నట్లు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్.పి. ఉమామహేశ్వరరావు ఆయన దృష్టికి తెచ్చారు. అలాగే పెదపూడి సచివాలయాల్లో గల పెదపూడి యద్దనపూడి గ్రామాల్లో ఉర్దూ పాఠశాల తో కలిపి మూడు మండల పరిషత్ పాఠశాలలో బడిలోనే ఉన్నట్టు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సోమయాజుల శ్రీరామాంజనేయులు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి శివశంకరరావు, సిఆర్‌పి తాతా సమర్పణరావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రావి హౌస్ అరెస్టు

విశాలాంధ్ర-గుడివాడ : విజయవాడ ఇబ్రహీం పట్నంలో డిజియం కార్యాలయం వద్ద టిడిపి అధ్వర్యంలో ఇసుక మైనింగ్‌పై జరిగే నిరసనకు వెళ్ళాకుండ ముందుస్తు చర్యలో భాగంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును బుధవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమ ఇసుక మైనింగ్ ఫిర్యాదు చేయడానికి తెలుగుదేశం పార్టీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఆక్రమంలు బయట పడతాయనే ముందుస్తుగా అరెస్టులు చేయడం జరిగిందన్నారు.

పిన్నమనేని బాబ్జి హౌస్ అరెస్ట్

టిడిపి నాయకుడు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ)ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

వలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర పెదపారుపూడి : మండలంలోని మూడు గ్రామాలలో వాలంటీర్ల పోస్టులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి బుధవారం తెలిపారు. యలమర్రు సచివాలయం పరిధిలో ఒక పోస్టుకు గాను ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వెంట్రప్రగడ సచివాలయం-2 పరిధిలో రెండు పోస్టులకు గాను, ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారని, దోసపాడు సచివాలయం పరిధిలో ఒక పోస్టుకు ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఏవో రమణారావు ఏసుబాబు ధ్రువపత్రాలను పరిశీలించారు.

'యువగళం'కు సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు 200 రోజులు పూర్తయిన సందర్భంగా పామర్రు నియోజకవర్గంలోని తోట్లవల్లూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బద్రిరాజుపాలెం మీదగా చాగంటిపాడు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్లకుమార్‌రాజా ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 5 గంటలకు జరుగుచున్నందున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు బుధవారం పిలుపునిచ్చారు.

రహదారి భద్రత చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో రహదారి భద్రతకు గట్టిగా చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై మాసంలో 74 ప్రమాదాలు జరుగగా అందులో 21 ప్రాణాంతక ప్రమాదాలు జరిగితే 24 మంది మృతి చెందారని, 53 సాధారణ ప్రమాదాలు జరిగితే 76 మంది గాయపడ్డారన్నారు. గత నెలతో పోలిస్తే ప్రాణాంతక మరణాలు7 తగ్గాయని, 24 మంది అధికంగా గాయాల పాలయ్యారన్నారు. ప్రమాదాలు జరిగిన కేసులను విశ్లేషిస్తే ప్రధానంగా ఐదు ప్రాంతాలలో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో జాతీయ రహదారి-ఎన్ హెచ్ 65 మార్గంలో జుజ్జువరం గ్రామం, గంగూరు సెంటరు, కనుమూరు గ్రామం, కొనతనంపాడు క్రాస్ రోడ్, ఎన్ హెచ్ -216 మార్గంలో హుస్సేన్ పాలెం గ్రామం వద్ద అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడ రహదారి భద్రతకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు తాత్కాలిక ఏర్పాట్లు చేయమని మొదటి సమావేశంలో చెప్పామని ఇక రెండవసారి ఎలాంటి తప్పిదాలను మన్నించే లేదని స్పష్టం చేశారు. మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు పనితీరు మరింత మెరుగుపరుచుకోవలసిన అవసరం ఉందన్నారు.

జిల్లా రవాణా అధికారి సీతాపతి మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న రహదారి భద్రత చర్యలను కలెక్టర్ కు వివరించారు. పోలీసులు 304,338 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు కింద నమోదు చేసినప్పుడు సంబంధీకుల డ్రైవింగ్ లైసెన్సులను మూడు నెలల నుంచి సంవత్సరం పాటు సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఆ ప్రకారం ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 179 డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం రహదారి భద్రత సంకేతాలు చిహ్నాలపై రవాణా శాఖ రూపొందించిన పుస్తకాలు, గోడపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి సీతాపతి, డి.ఎస్.పి మాధవరెడ్డి,జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ,, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ దివాకర్, ఎంవిఐలు నాయక్, సిద్దిఖ్, శ్రీనివాసు, సుబ్బారావు, సోనీ ప్రియ, ఆయేషా, సంగీతరావు, సత్యనారాయణ, ఎన్ హెచ్ ఎ ఐ సైట్ ఇంజనీర్ ఎం ఓ ఆర్ టి హెచ్ ఇంజనీరు తదితర అధికారులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తం : కలెక్టర్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు రకాల ఓట్ల తొలగింపునకు సంబంధించిన రికార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఓటరు నమోదు అధికారులు (ఈఆర్‌ఓలు), ఏఈఆర్‌ఓలు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల తొలగింపు, నూరుశాతం స్థూల నమోదు నిష్పత్తి (జిఈఆర్) తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈఆర్వోలు అందరూ ఇదివరకు మృతి చెందిన, ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నా, శాశ్వతంగా వలస వెళ్లడంతో తొలగించిన మూడు రకాల ఓట్లలో యాదృచ్ఛికంగా 500 కేసులను క్షుణ్ణంగా పరిశీలించి పక్కాగా సంబంధిత రికార్డులను, జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యా, సామాజిక అభివృద్ధి ప్రాధాన్యత అంశాలున్నారు గ్రామ వార్డు సచివాలయాల సంక్షేమ, విద్యా కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి వారి పరిధిలో గల వాలంటీర్ల ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 5 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ బడిలో గాని కళాశాలలో కానీ చేరి ఉండాలని స్పష్టం చేశారు. వారు రెగ్యులర్ లేదా సార్వత్రిక (ఓపెన్) విద్యాసంస్థల్లో ఏదో ఒకచోట చేరి ఉండాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ వెంకటేశ్వర్లు, 7 నియోజకవర్గాల ఈ ఆర్ ఓ లు ఐ కిషోర్, పద్మావతి, శివ నారాయణ రెడ్డి, పార్వతి, రాజ్యలక్ష్మి, చంద్రలీల, శ్రీనివాసరావు, డిఇఓ తహేరా సుల్తానా, డి ఎల్ డి ఓ సుబ్బారావు, తహసిల్దార్లు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయాల సంక్షేమ విద్య కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.

145 మందికి నూతన పింఛన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : డాక్టర్ వైఎస్ఆర్ పెంక్షన్ కానుక ద్వారా సెప్టెంబర్ నెలలో 145 కొత్త పింఛన్లు పంపిణీకి మంజూర య్యాయి. 16 సచివాలయాలలో 15 సచివాలయాలకే స్వల్పసంఖ్యలో మంజూరు కావడంపై ఆయా పంచాయతీలలో సిబ్బందిలో ఆందోళన ప్రారంభమైంది. ఒక్కొక్క సచివాలయంలో ఆయా గ్రామాలనుబట్టి 15 నుంచి 60 దాకా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. జూన్ నెలలో రావాల్సిన పింఛన్లు సెప్టెంబర్ నెలలో రావటమే కాకుండా అవి కూడా అతి స్వల్పంగా రావడంతో పెన్షన్ మంజూరు కానీ అర్జీ దారులకు ఏ విధంగా నచ్చ చెప్పాలో తెలియక తికమకలు పడుతూ వచ్చిన వాటినిపంపిణీకి సిద్ధం చేశారు. కొత్త పింఛన్లు మంజూరైన సంగతి దావానంలా వ్యాపించడంతో ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, సంబంధిత వాలంటీర్లకు అర్జీదారుల తాకిడి పెరిగింది. అయితే పెన్షన్లు మంజూరు కాని అర్హులైన అర్జీదారులు"మాకెందుకు పెన్షన్ రాలేదని"నిలదీయడంతో వారు ఏ జవాబు చెప్పలేని స్థితిలో కొట్టుమిట్టాలాడుతున్నారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలానికి ఆగస్టు నెల పంపిణీలో 8508 మంజూరు కాగా సెప్టెంబర్ నెల పంపిణీ కోసం కొత్తగా మంజూరైన పెన్షన్లు 145 తో కలిపి 8653 మంజూరైనాయి. మండలంలో కొత్తగా మంజూరైన వైయస్సార్ ఫంక్షన్ కానుక వివరాలు ఇవే... అవిరిపూడి సచివాలయానికి12,, అయ్యంకికు 13, చినముత్తేవికి 5, కోసూరుకు 20, కూచిపూడి కి 13, మంత్రి పాలెం కు 6, కాజ-1కు7, కాజ-2కు9, మొవ్వ-1 కి 13, మొవ్వ-2 కు 6, వేములమడ కు 4, పెద ముత్తేవికి7, పెడసనగలుకు 5, పెదపూడి కి 15, నిడుమోలు సచివాలయానికి 10 పెన్షన్లు మంజూరు కాగా భట్ల పెనుమర్రు సచివాలయానికి ఒక్క పింఛను కూడా మంజూరు కాకపోవడం గమనార్హం!. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు తమ పరిస్థికుకుడితిలో పడ్డ ఎలుక చందాన మారిందని వాపోతున్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల రద్దుకు కుట్రలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఏపీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ టీచర్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ కో కన్వీనర్ జగదీష్ ఆరోపించారు. బుధవారం గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల జేఏసీ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ ఎలాగైనా తీసివేయాలనే ఆలోచనతో మిడిల్ లెవెల్ ఆఫీసర్స్ కమిటీని నియమించింది అని మండిపడ్డారు.దళిత గిరిజన ఉద్యోగులు సైతం అన్ని ప్రభుత్వ శాఖలలో తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారన్నారు. సమాజంలో సమానత్వాన్ని సాధించటం కోసమే డా. బి. ఆర్ అంబేష్కార్ రాజ్యాంగంలో రిజర్వేషన్‌లు ఏర్పాటు చేశారన్నారు. మిడిల్ లెవెల్ ఆఫీసర్స్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ టీచర్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఆందోళనలు చేపట్టామన్నారు. ప్రభుత్వ తక్షణమే తమతో చర్చలు జరిపి తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్లో ఎంపవర్డ్ కమిటీ నివేదికను అమలు చేయాలన్నారు.ఇరిగేషన్ శాఖలో సీనియర్లకు ఎఫ్ఏసి,ఇన్‌చార్జీలుగా ఇవ్వాలని వాటిలో ఆర్‌ఓఆర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.మిడిల్ లెవెల్ ఆఫీసర్స్ కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేస్తే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది తీవ్ర ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీ నివేదిక ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేలా ఉందని మండిపడ్డారు. తక్షణమే కమిటీ నివేదికను ఉపసంహరించుకోవాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ ధర్నాలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తెలుగు' సముదాయం

విశాలాంధ్ర-కూచిపూడి : తెలుగుపాఠ, అభ్యాసనపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తగిన రీతిలో బోధన చేయాలని నిడుమోలు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చలమల శెట్టి అన్నపూర్ణమ్మ సూచించారు. ఆ పాఠశాలలో బుధవారం మొవ్వ, పామర్రు, గూడూరు మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల నుంచి 40 మందికి పైగా హాజరైన తెలుగు ఉపాధ్యాయులకు ఒకరోజు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. నిడుమోలు స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ పంది కృష్ణార్జునరావు ఈ కార్యక్రమానికి సహకరించారు.

CHANGE OF NAME

I, **KANTAMNENI LALITHAMBA** (Old Name), W/o. K. Sarat Chandra Prasad, R/o. D.No. 12-124, Ramanagaram, Lakshmipuram, Krishna Dist. - 521 131, A.P. I, declare that I, have changed my name as **KANTAMANENI LALITHAMBA** (New Name). Hereafter my name is known and called as **KANTAMANENILALITHAMBA**.

సహారా అకౌంటు పాస్‌బుక్ పోయినది

కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం ఐనంపూడి గ్రామం డోర్ నెం: 2-74 కాపరస్తులు **చీదెళ్ళ కృష్ణ కుమారి, (భర్త) శ్రీనివాస రావు ,** ఆధార్ నెం: 5376 1358 4001కి సంబంధించిన సహారా క్రెడిట్ కోఆపరేటివ్ లిమిటెడ్, ఉయ్యూరు బ్రాంచి ద్వారా ఎకౌంటు **నెంబర్:70724800177** గల పాస్ పుస్తకం మరియు సహారాకి సంబంధించిన ఇతర కాగితాలు జిరాక్స్ నిమిత్తం **ది.16/8/2023** తేదిన ఆటోలో ఐనంపూడి నుంచి వీరంకిలాకు వెళ్ళుతుండగా సదరు సంచి ఎక్కడో జారిపోవడం జరిగింది. వెంటనే గమనించి ఆ దారిలోని అందర్నీ వాకబు చేసినా ఉపయోగం లేదు. కావున ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింది తెలిపిన చిరునామాకి తెలియజేయువలెనని విజ్ఞప్తి.

చీదెళ్ళ కృష్ణ కుమారి,
భర్త: శ్రీనివాస రావు, ఐనంపూడి-521138,
పమిడిముక్కల మండలం, సెల్:9666027539

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు

I.A.No: 70/2023 in OS.No: 467/2019

బిట్వీన్:
పోతునూరు రామచంద్రరావు మరియు ఇతరులు ...పిటీషనర్లు

మరియు

పోతునూరు వెంకట రంగారావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టు,
సురవరపు మౌనిక W/O మహేష్ & D/o పోతునూరు ప్రభాకరరావు, D.No: 14-82/1, తేలప్రోలు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ ..... 6వ రెస్పాండెంట్

OS.No: 467/2019 దావా నందు 3వ ప్రతివాది అయిన పోతునూరు లీలారాణి గారు మరణించుట చేత దావా నందలి వాదులు, ఆమె వారసులను చేర్చమని కోర్టు వారిని కోరుతూ I.A.No: 70/2023 పిటీషను దాఖలు చేసినారు, సదరు I.A.No: 70/2023 పిటీషను నందు 6వ రెస్పాండెంటు అయిన సురవరపు మౌనిక గారికి సదరు I.A.No: 70/2023 పిటీషను నందలి విషయములు తెలియగలందులకు ది.5-9-2023న వాయిదా అయియున్నది. కావున 6వ రెస్పాండెంట్ వ్యక్తిగతముగా గాని, ప్లీడర్ ద్వారా గాని ది.5-9-2023 ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ముందు హాజరు అయ్యి వారి అభ్యంతరములను తెలుపవలయును లేని యెడల వారి పరోక్షమున సదరు I.A.No: 70/2023 పిటీషను తీర్మానించబడునని తెలియచేయుడమైనది

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

కె. జోగేశ్వరరావ్, అడ్వకేట్
డోర్ నెం.29-1-10, శేషాద్రి శాస్త్రి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ -2
గన్నవరం
ది.30-08-2023 సెల్ :9393434471

ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం :మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో రైతులు సుభిక్షంగా పంటలు పండించుకుంటున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డ మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో సాగునీరు లేక ఎండిపోతున్న పొలాలను వెంకట్రామ్ గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు సాగునీరు లేక నాట్లు వేసిన పొలాలు ఎండిపోతుంటే సాగునీరు అందించి వారికి భరోసా కల్పించాల్సింది పోయి రైతాంగం సుభిక్షంగా ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వంతులవారి విధానం వలన కాలువకు దగ్గర్లోని పొలాలకు మాత్రమే నీరు అందుతుందని, దుగువన ఉన్న పొలాలు నీరందక ఎండిపోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వంతులవారి విధానాన్ని వదిలి, రైతులకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి దివిసీమ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

రైతులతో కలిసి ఉద్యమం : సర్పంచ్ లంకమ్మ ప్రసాద్

సాగునీరు సక్రమంగా అందక నాటు వేసిన పొలాలు ఎండిపోతున్నా కనీసం ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, నీరు అందక పొలాలు ఎండిపోతున్నా యని పంట బోదులలో ఇంజిన్లు పెట్టుకుని పొలాలు తడుపుకుందామని రైతులు ప్రయత్నం చేస్తుంటే మైలు జవానులు వచ్చి రైతులను అడ్డుకుంటున్నారని అన్నారు. వంతుల వారి విధానం వలన కాలువ దగ్గర్లోని పొలాలకు మాత్రమే నీరు అందుతుందని, ఎగువన ఉన్న రైతులు పొలాలకు నీరు పెట్టి పిండి చల్లుకుంటుంటే, దిగువన ఉన్న రైతులు మాత్రం పంట బోదులపై కూర్చుని నీటి కోసం ఎదురుచూడాల్సి వస్తుందని అన్నారు. మరో నాలుగు రోజులలో చివరి భూముల వరకు సాగునీరు అందని పరిస్థితులలో గ్రామంలోని రైతులందరితో కలిసి భారీఎత్తున ధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పంతాని మురళీధరరావు, మాజీ జడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, దాసినేని శ్రీనివాసరావు, బచ్చు రఘునాధప్రసాద్, యలవర్తి ఆది, విశ్వనాధుని శంకరరావు, దాసినేని సంపత్ కుమార్, కటికల బసవ రాములు, రైతులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలో జిల్లా, సబ్ డివిజన్ మండల వ్యవసాయ అధికారులు గ్రామీణ విత్తనో త్పత్తి పథకంపై రైతులకుబుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు నిర్వహించిన పాల్గొన్న వ్యవసాయ అధికారులు మేలైన వరి విత్తనాల ఉత్పత్తిని, వరి పైరు పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను వివరించారు. వరి పంటలో కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, ఎలుకల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు పలు సూచనలను అందజేశారు ఈ సందర్భంగా వెద పద్ధతిన సాగు చేసిన వరి పొలం, కూలీలతో నాటు వేసిన పొలాలని పరిశీలించి రైతులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం (మచిలీపట్నం) జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ కే జ్యోతి రమణి, చెరుకు పరిశోధన కేంద్రం (ఉయ్యూరు) సీనియర్ శాస్త్రవేత్త డి సుధారాణి, మొవ్వ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారిణి (ఏ డి ఏ) ఎస్ శ్యామల, మండల వ్యవసాయ అధికారి కే శివప్రసాద్, సచివాలయ వ్యవసాయ సహాయకులు కె రాజేష్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులను చైతన్యం చేసేందుకు క్రీడలు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య సంయుక్త కార్యదర్శి కే.వి.రాధా కృష్ణ, మండల విద్యా శాఖాధికారిణి ఆర్.కమల సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల విధి విధానాలు, విద్యార్థులను మానసికంగా చైతన్య వంతులను చేసేందుకు వారి మనస్సు క్రీడాల వైపు మరల్చడం పాఠశాల మరియు ఆడుదాం ఆంధ్ర తదితర క్రీడలలో క్రమశిక్షణ తో ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహించడం గురించి వివరించారు.ప్రాధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని పర్యవేక్షణ లో నియోజక వర్గ సమన్వయ కర్త ధనియాల నాగరాజు కార్యక్రమంలో ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు, బాపులపాడు మండలం సమన్వయకర్తలు హరి నారాయణ, వెంకటేశ్వరరావు అన్ని మండలాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు (విశ్రాంత) యం ముక్తే శ్వరరావు విశ్లేషకులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు, బాపులపాడు మండలం సమన్వయకర్తలు హరి నారాయణ, వెంకటేశ్వరరావు అన్ని మండలాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సీనియర్ వ్యాయమ విద్య ఉపాధ్యాయులు (విశ్రాంత) యం ముక్తే శ్వరరావు విశ్లేషకులు గా హాజరయ్యారు.

వృద్ధాశ్రమం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విజయవాడ నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీనివాస నిలయం చారిటీస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని ప్రముఖ ఎన్ఆర్ఐ, ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్(అమెరికా) సీనియర్ డైరెక్టర్, వెస్సో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు గురజాపు వరప్రసాద్ బుధవారం ప్రారంభించారు. శ్రీనివాస నిలయం చారిటీస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయవాడ తూర్పు నియోజవర్గ ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస నిలయం చారిటీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభాలో వరప్రసాద్ మాట్లాడుతూ ఏపీలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీనివాస నిలయం చారిటీస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం మంచి విషయమని, ఆదరణలేని వృద్ధులను చేరదీసి, వారి సంరక్షణ బాధ్యతలు స్వీకరించడం సాధారణ విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ వజ్రాల శివకుమార్, నగర బీజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిప్పాడ చందు, వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు, విశ్వంలో విలీనం ట్రస్టు అధ్యక్షులు పెంటా శ్రీనివాసరావు, ప్రముఖ సినీ దర్శకురాలు మంజుల సూరోజు, విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా నేతలు పట్నాల సావిత్రి, కల్లూరి శ్రీవాణి పాల్గొన్నారు.

వసుదైవ కుటుంబం ఆకాశవాణి సంగీత సంధ్యారాగం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రసార భారతి ఆధ్వర్యంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం జి 20 సందర్భంగా సిద్ధార్థ ఆడిటోరియంలో సంగీత సంధ్య పేరిట జానపద కళారూపం,లలిత, శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో రెండవరోజు బుధవారం నాటి ప్రదర్శనలు కళలు విశ్వంలో అందరినీ ఒక చోటికి చేరుస్తాయని, చేర్చగలవని తెలుపుతూ సాగాయి. కులమతప్రాంతాలకతీతంగా విశ్వమంతా ఒక్కటే అనే భావనతో వసుదైవ కుటుంబకంగా జీవించిన నాడు ప్రజలలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని మాతృభక్తిని,దేశభక్తిని, దైవభక్తిని తెలుపుతూ సాగాయి. విజయవాడ ఆకాశవాణి అధికార బృందం రెండు రోజుల కార్యక్రమాన్ని పర్యవేక్షించగా రెండవ రోజు కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు తదితర ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు.

జమున జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ(కల్చరల్) : గాంధీనగర్‌లోని హనుమంత రాయ గ్రంథాలయం వద్ద బుధవారం జమున కళాపీఠం సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం లక్ష్మణరావు ఆధ్వర్యంలో సినీ నటి జమున జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ మాజీ ఎంపీ జమున ఐదుభాషల్లో 200 సినిమాలకుపైగా నటించారని అన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రవికుమార్, కొప్పరపు బలరామ్, జూలూరి ప్రవంతి పాల్గొన్నారు.

జువాలజీ, కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పోస్టులకు ధరఖాస్తులు : సుమిత్రాదేవి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో జువాలజీ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కో-ఆర్డినేటర్ బీ.సుమిత్ర దేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణా జిల్లా ఈడుపుగల్లు ఐఐటీ-నీట్ అకాడమీలో జువాలజీ ఫ్యాకల్టీకి, కర్నూలు జిల్లా చిన్నటేకూరు ఐఐటీ-నీట్ అకాడమీలో కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 4వ తేదిన కృష్ణా జిల్లా ఈడుపుగల్లులోని ఐఐటీ-నీట్ అకాడమీలో నిర్వహించే ఇంటర్వ్యూ(మౌఖిక)పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు https://jnbnivas.apcfss.in వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఉత్సాహాన్ని నింపిన బస్సుయాత్ర

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : సీపీఐ రాష్ట్రవ్యాప్త బస్సుయాత్ర ఈ నెల 24వ తేదీన విజయవాడ నగరానికి విచ్చేసిన సందర్భంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో భవానిపురంలో వందలాది స్కూటర్లతో బస్సుయాత్రకు స్వాగతం పలికి, నగరంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా, ధర్నాచౌక్‌లో జరిగిన బహిరంగ సభ విజయవంతంగా నిర్వహించామని బుధవారం సంగుల పేరయ్య అధ్యక్షతన జరిగిన నగర పార్టీ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. దాసరిభవన్‌లో సీపీఐ నగర కార్యవర్గ సమావేశానికి జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, అమరావతి రాజధానిగా కొనసాగించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, ఈనెల ఈనెల 17వ తేదీన ప్రారంభమైన రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర 24వ తేదీన ఎన్టీఆర్ జిల్లా పర్యటించిన సందర్భంలో ప్రజలలో మంచి స్పందన కలిగించిందని, పార్టీ నిర్వహిస్తున్న బస్సుయాత్రను ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని అన్నారు. అలాగే నగరంలో స్కూటర్ ర్యాలీ, బహిరంగ సభలో విజయవంతం చేయడంలో నగర పార్టీ నాయకులు, శ్రేణులు కృషి చేశారని అభినందించారు. సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ బస్సుయాత్ర ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో జరిగే పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. పార్టీ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు భవిష్యత్తు కార్యక్రమాన్ని వివరించారు.

మృతుని కుటుంబానికి సామినేని పరామర్శ

విశాలాంధ్ర-వత్సవాయి: ఇందుగుపల్లిలో కొండముచ్చుల దాడిలో మృతి చెందిన పెద్దపోగు సామెలు(46) వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహానికి వెళ్లి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరామర్శించారు. గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కొండముచ్చులను వలల ద్వారా పట్టించి దూర ప్రాంతాలలోని అడవుల్లో వదిలేస్తున్నారని అన్నారు. సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సాయం అందేలా చేస్తానని వారి కుటుంబానికి సామినేని ఉదయభాను భరోసా ఇచ్చారు.

రాజకీయ పక్షాలు సహకరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పష్టమైన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు రాజకీయ పక్షాలు తమ పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులను కోరారు. స్పెషల్ సమరీ రివిజన్-2024లో భాగంగా బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో సమన్వయంతో నెల రోజులు ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన విజయవంతంగా నిర్వహించారన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవ ర్గాల్లో 16 లక్షల 670 మంది ఓటర్లుండగా వీరిలో 15 లక్షల 89 వేల 244 మంది ఓటర్లను డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో పరిశీలిం చారు. వివిధ కారణాలతో పరిశీలించాల్సిన 11,426 మంది ఓటర్ల వెరిఫికేషను బీఎల్‌వోలు పరిశీలించి నిర్ధారించుకునేలా ఇఆర్‌వోలు, ఎఇఆర్‌వోలను ఆదేశించామ న్నారు. ఆఫ్‌లైన్, అన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరిగిందన్నారు. సాంకేతికంగా ఎదురయ్యే ఇబ్బందులను ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో సేకరించిన ఫారం-6, 7, 8కు సంబంధించి నమోదైన వాటిలో జిల్లాలోని ఏడు నియోజకవర్గా లలో ఫారం-6కు సంబంధించి 35,292, ఫారం-6ఏ 5, ఫారం-7కు 26,876, ఫారం-8కు నమోదైనా మొత్తం 45,509 ధరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని అధికారు లను ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయపార్టీల ప్రతినిధులు పలువురు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలన, జాబితాకు సంబంధించిన సమచారం అందించేందుకు నియోజకవర్గ ఇఆర్‌వోలు, ఏఇఆర్‌వోలు సహకరించాలని, ప్రతి పోలింగ్ బూత్‌లోను 1500 ఓటర్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, వైసీపీ ప్రతినిధి ఆంజనేయరెడ్డి, టీడీపీ ప్రతినిది శివరాంప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిది ఏసుదాస్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిది రామేశ్వరబాబు, బీజేపీ శ్రీహరి, సీపీఎం డీవీ.కృష్ణరావు కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అప్‌లోడ్ వేగవంతం

ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనలో సేకరించిన సమాచారాన్ని ఎన్నికల కమీషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహాశీల్దార్లతో కలెక్టర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలు, నెల రోజుల పాటు ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలనలో సేకరించిన సమాచారాన్ని ఒకటికి రెండు సార్లు సరిచూసుకుని ఆఫ్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని అన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో 16 లక్షల 670 మంది ఓటర్లుండగా వీటిలో 15,89,244 మంది ఓటర్లను డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో పరిశీలించారు. ఇంకా పరిశీలించాల్సిన 11,426 మంది ఓటర్ల వెరిఫికేషను బీఎల్‌వోలు పరిశీలించి నిర్ధారించుకోవాల న్నారు. నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే నగర పరిధిలోని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 3,003, విజయవాడ తూర్పులో 1,640, విజయవాడ పశ్చిమలో 214, తిరువూరులో 32, మైలవరంలో 1055, జగ్గయ్యపేటలో 4,297, నందిగామ నియోజకవర్గంలో 1,185 మంది ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. ఆఫ్‌లైన్, అన్‌లైన్‌లో వ్యత్యాసాలను సరిచూసుకుని ఎదురవుతున్న ఇబ్బందులను ఎన్నికల కమీషన్ సాంకేతిక అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియలో సేకరించిన ఫారం-6, 7, 8కు సంబంధించి నమోదైన వాటిలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఫారం-6కు సంబంధించి 35,292, ఫారం-7కు 26,876, ఫారం-8కు 45,509 ఆఫ్‌లైన్, అన్‌లైన్‌లో నమోదైన ధరఖాస్తుల వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో జిల్లాలో గృహ ప్రవేశాలు నిర్వహించే 15,127 గృహాలను సిద్ధమయిన ఆయా లేఅవుట్లలో అన్ని గృహాలకు విద్యుత్ కనెక్షన్లు, మ్యాజిక్‌సోక్ పిట్‌లు, కాలనీలలో అంతర్గత రోడ్లు, నీటి వసతి, కాలనీల ముఖ ద్వారం వద్ద ఆర్చి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో మోహన్‌కుమార్, హౌసింగ్ పీడీ ఎం.రజనీకుమారి, సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, జిల్లా కో-ఆర్డినేటర్ శైలజ పాల్గొన్నారు.

హెల్త్ కార్డులతో ఉద్యోగులకు వైద్యం

ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.జే.సుమన్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రైవేటు ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులపై వైద్య సహాయం అందించడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో చికిత్సలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.జే.సుమన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డు(ఇహెచ్‌ఎస్)పై అందిస్తున్న వైద్య సహాయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జే.సుమన్ బుధవారం ఆయన కార్యాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 106 ప్రైవేటు ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, 6 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల, 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2,510 రకాల వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల వద్ద 24 గంటలు ఆరోగ్య మిత్ర సేవలను అందుబాటులో ఉంచడంతో పాటు 104హెల్ప్ లైన్ నెంబర్‌ను ఆరోగ్య శ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ ఆసుపత్రి టీమ్ సభ్యులు, సంబంధిత ఆరోగ్య మిత్రల మొబైల్ ఫోన్ నెంబర్లను ఆసుపత్రి వద్ద ఉన్న ఇహెచ్‌ఎస్ డెస్క్ వద్ద ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులపై ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. వైద్య సహాయం అందించేందుకు నిరాకరించే ప్రైవేటు ఆసుపత్రుల వివరాలను తన దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీఎన్‌జీవో నాయకులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు హెల్త్ కార్డులపై వైద్యసేవలు పొందడంలో అనేక సమస్యలను ఎదురవుతున్నాయని, కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యలు ప్రభుత్వం నుండి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా వైద్య సేవలు అందించేందుకు నిరాకరిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో పాటు ఇతర అత్యవసర సమయాల్లో జాప్యం లేకుండా తక్షణమే వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఆరోగ్యశ్రీ అధికారులు, ఉద్యోగ సంఘ నేతలు, ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తే హెల్త్ కార్డులపై వైద్యసేవల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎస్‌టీయు నాయకులు ప్రసాద్, కిశోర్, ఏపీయుటిఎఫ్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రభుత్వ పెన్షన్స్ అసోసియేషన్ ప్రతినిధి నారాయణరావు, పీఆర్‌టీయు ప్రతినిధులు హరిశరన్, షేక్ నావాబ్‌జానీ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.శ్రీనివాసమూర్తి, ఏపీఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా నాయకులు సతీష్‌కుమార్, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో సత్రం నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు, ఎల్బీనగర్ వాస్తవ్యులయిన చిన్నం యాగయ్య, కుమారుడు నరేష్, అల్లుడు టి శ్రీను, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో దివంగత చిన్నం యాగయ్య, జ్ఞాపకార్థం, దేవస్థానానికి విచ్చేసే సాధారణ భక్తుల విశ్రాంతి కొరకు రూ.70 లక్షలతో ధర్మసత్రం భవనాన్ని నిర్మించుటకు గతంలోనే అంగీకార పత్రాన్ని ఇచ్చారు. బుధవారం దాతలచే భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నం యాగయ్య కుటుంబ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.రమేష్ నాయుడు. ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ కార్యనిర్వాహక ఇంజనీర్ టి.వైకుంఠరావు, ఏఇ రాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దాతలకు అమ్మవారి ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులతో ఆటాడుకుంటున్నారు?

విస్సన్నపేట జడ్పీ పాఠశాల ఆటస్థలంలో నిర్మించిన ప్రభుత్వ భవనాలు, విస్సన్నపేట జడ్పీ పాఠశాల ప్రాంగణంలో నిర్మితమైన సచివాలయం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మన రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాలయాల్లో ఆటలకు ఇస్తున్న శిక్షణ, ప్రాధాన్యత ఆధారంగా ఐపిఎల్ తరహా ఆటగాళ్లు తయారవ్వాలని ఇటీవల సీఎం జగన్ వ్యాఖ్యానించారు. దీనికి తోడు విద్యాలయాల్లో 'ఆటాడుకుందాం' పేరుతో క్రీడాభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోనే విద్యార్థుల సంఖ్యలో రెండవస్థానంలో ఉన్న విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక్కడ పాఠశాల ఆవిర్భావం సమయంలో దాతలు పాఠశాల భవనాల ఏర్పాటుకు కొంతస్థలం సమకూర్చటంతోపాటు, ఆర్‌ఎస్.నెం.212లో విద్యార్థుల క్రీడాభివృద్ధి, ఆటపాటలకు అనువుగా సుమారు ఐదు ఎకరాల స్థలం సమకూర్చారు. విద్యాలయం అంతకంతకూ అభివృద్ధి చెంది, తాజా ప్రభుత్వం 3వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తరగతులు పెంచటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ విద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడల్లో తమ ప్రతిభను చూపి, ప్రథమస్థానాలు సాధించారు. మూడుసార్లు ఈ విద్యాలయం ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి, ఇక్కడి క్రీడాకారుల స్ఫూర్తిని ప్రభుత్వానికి తెలియజేసింది. తాజా పరిస్థితుల్లో ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు క్రీడాస్ఫూర్తి ఉన్న విద్యార్థుల్లో ఆసక్తి కలిగిస్తున్నా, పాలకుల చర్యలు ఇందుకు భిన్నంగా ఉండటంతో వారి ఆశలు నిరాశగా మారుతున్నాయి. విద్యార్థులకు దాతల ద్వారా సమకూరిన ఆటస్థలాన్ని రెవిన్యూశాఖ రికార్డుల్లో తమ స్థలంగా చూపుతూ, గ్రామ సచివాలయ నిర్మాణంతో సహా వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు కేటాయించింది. ఇందుకు ప్రతిగా విద్యార్థులకు అవసరమైన ఆటస్థలాన్ని కనీసం చూపలేదు. దీంతో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఆశలు పెంచుకున్న విద్యార్థుల క్రీడాసక్తిపై క్రీనీడలు పరుచుకున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యార్థులకు అవసరమైన ఆటస్థలాన్ని చూపాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఈరోజు సర్కిల్ 3 కార్యాలయం పటమటలో మానవ హక్కులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం, వినియగదారుల హక్కులు, గృహ హింస, ఆస్థి వివాదాలు, ఉచిత న్యాయ సలహాలపై వివరించారు. దీనిలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 3 విభాగానికి చెందిన మెప్మా రిసోర్స్ పర్సనల్ మహిళా స్వయం సహాక సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఉమామహేశ్వరి మెప్మా టెక్నికల్ ఎక్స్పర్ట్ ఫణికుమార్, సోషల్ వర్కర్స్ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బోడపాటి దాసు, ఎన్టీఆర్ జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీమతి జి శిరీష ఏలూరు జిల్లా హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి పావని సచిన్ మూర్తులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల నిరసన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో దస్తావేజు లేఖరులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు, విక్రయదారుల మధ్య దస్తావేజులేఖరుల వ్యవస్థను రూపుమాపుతూ, ఆన్‌లైన్ విధానం అవలంభించాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం, ప్రజల ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఇటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి, అధికారులకు వినతిపత్రం అందజేయటంతోపాటు, పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కె.రామకృష్ణ, పోతుల శ్రీనివాసరావు, కేతేపల్లి విజయశేఖర్, గోనెల దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ పనుల ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సుమారు రూ.1కోటి 40 లక్షల ప్రభుత్వ నిధులతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కోట్ల రూపాయలు వెచ్చించి కొండప్రాంతలు, కాలనీలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అయినా ప్రతి పక్షాలు అబద్ధపు ప్రచారాలతో నీచ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క డివిజన్‌ను కోట్లాది రూపాయలతో అభివృద్ధిపరుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గం ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు అంబెడ్కర్, నిర్మలా కుమారి, ప్రవల్లిక, రహేన, మాధురి వైసీపీ నాయకులు ప్రసాద్, విఠల్ పాల్గొన్నారు.

నిమ్మరాజుకు తెలుగు భాషా సేవా పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు నేతృత్వంలో వారం రోజులుగా జరుగుతున్న తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి వేడుకలు మంగళవారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా ముగిశాయి. సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావును జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలుగు భాషా సేవా పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ పీ.గౌతమ్ రెడ్డి, నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ చైర్మన్ మేధపాటి వెంకట్, సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, శాసనమండలి వైకాపా పక్ష నేత, మాజీ కేంద్ర మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆత్మీయ చేయూత

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలోన్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఫౌండర్ గొర్దంటి.సాయి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పేద,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న చిన్నారులకు ఆత్మీయ చేయూత అనే కార్యక్రమం ద్వారా పది రకాల పౌష్టికాహారం పదార్థాలు గల న్యూట్రీషియన్ కిట్ ను సుమారు మూడు వందల మందికి ఉచితంగా అందజేశారు. చిన్నారులకు రక్తపరీక్షలు జరిపి తగు ఆరోగ్య సూచనలు చేశారు. పేద మహిళలకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ బాండ్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం, న్యూ జనరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి. రాజేశ్వరీదేవి,డాక్టర్ ప్రశాంత్ ఎన్ ఎ సీ ఓ, డాక్టర్ కిషోర్ జెడిసీఎస్టి ఏపి ఎస్ ఎ సీ ఎస్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఏపిఎస్‌ఏసీఎస్ , డాక్టర్ ఉషారాణి ఎన్టీఅర్ డిస్ట్రిక్ట్ లెపరసీ ఎఐడిఎస్ అండ్ టీబీ ఆఫీసర్, కిరణ్ పండిట్ ఎన్టీఅర్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డిఎపిసీయు, డాక్టర్ నిర్మలా గ్లోరీ అర్కె ఎస్ కె స్టేట్ ఆఫీసర్, తంబు రాజ్ స్టేట్ మేనేజర్ వై అర్ జీ కేర్ ఏపి, అమృతహస్తం చైర్మన్ దారా కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గనుల శాఖ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ కార్యాలయానికి వెళ్లే దారిని పోలీసు బలగాలు అష్టదిగ్బంధం చేశాయి. ఇసుక విధానంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అరాచకాలపై గత మూడు రోజులుగా తెలుగుదేశం పార్టీ అనేక విధాలుగా నిరసన తెలియజేస్తూ, బుధవారం ఇబ్రహీంపట్నం ఆంజనేయ టవర్స్ లో గల డైరెక్టర్ ఆఫ్ మైన్స్ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఉదయం 6 గంటల నుండి రింగ్ సెంటర్ నుండి వీటీపీఎస్ మెయిన్ గేట్ కు వెళ్లే దారిని పోలీసులు అష్టదిగ్బంధనం చేశారు. గొల్లపూడిలో దేవినేని ఉమాను తన నివాసంలో అరెస్టు చేయగా, నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యను ఇబ్రహీంపట్నం చేరుకోగానే రింగ్ సెంటర్ వద్ద అరెస్ట్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు మైన్స్ కార్యాలయం వద్దకు చేరుకోగానే పోలీసులు బస్సులో స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు ఏది ఏమైనా ప్రజా సమస్యలను కనీసం అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లనీయకుండా ఈ ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలకు ఒడిగట్టి, ప్రజాస్వామ్య గొంతు నొక్కే దిశగా అడుగులు వేస్తుందని పలువురు నేతలు విమర్శించారు. ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామినేని రాజా, చుట్టూ కుదురు శ్రీనివాసరావు, మైలా సైదులు, ధరణికోట విజయలక్ష్మి, కరిమికొండ శ్రీలక్ష్మి, కొత్తపల్లి ప్రకాష్, మరి కొంతమంది టిడిపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

రిజర్వేషన్ అభ్యర్థులకు అన్యాయం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తక్కువ మార్కులు పొందిన అభ్యర్థులకు ఓపెన్ కాంపిటీషన్‌లో, ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరీలో ఎంబీబీఎస్ సీట్లును కేటాయించడాన్ని, రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ బీసీ రాష్ట్ర నాయకులు కొలనుకొండ శివాజీ కోరారు. ఏపీలో మెడికల్ అడ్మిషన్స్‌లో పారదర్శకత కోసం ఏపీ హైకోర్టు సూచన మేరకు 2020లో రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు సభ్యుల హై లెవెల్ కమిటీని నియమించిందని, ఈ కమిటీ ఇచ్చిన నివేదికను అనుసరించి ఏపీ ప్రభుత్వం జీవో నెంబర్ 151ను జారీ చేసినట్లు వారు తెలిపారు. ఆ జీవో ప్రకారం వన్ టైం ఆల్ ఆప్షన్స్ అనే విధానం అమలులోనికి వచ్చిందని చెప్పారు. డాక్టర్ వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయం అధికారులు ఎంబీబీఎస్ అడ్మిషన్స్ రెండవ రౌండ్ నుండి ఈ జీవోను సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల ప్రతిఏడూ రిజర్వేషన్ వర్గాలకు చెందిన విద్యార్థులు 100 మెడికల్ సీట్లును నష్టపోతున్నారన్నారు. ఆ విధంగా చేసినట్లయితే ప్రతిభకు ఎటువంటి నష్టం జరగదని, కానీ రెండవ రౌండ్ నుండి ఈ జీవోలను కూడా సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల తక్కువ మార్కులు వచ్చిన వారికి ఓపెన్ కాంపిటీషన్లో, ఎక్కువ మార్కులు వచ్చిన వారికి రిజర్వేషన్‌లో సీట్లు కేటాయిస్తూ రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు దాదాపు 100 ఎంబీబీఎస్ సీట్లు నష్టం చేకూరుస్తున్నారు. ప్రస్తుతం జరగనున్న రెండవ రౌండ్ మెడికల్ అడ్మిషన్స్‌లో అన్ని జీవోలను సక్రమంగా అమలు చేసి అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులను కోరారు.

కంచికచర్ల మండల టీడీపీ అధ్యక్షుడి హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-కంచికచర్ల: తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రెండు రోజులుగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇసుక రీచ్‌లు, ఇసుక డంప్ లపై గత రెండు రోజులుగా ఇసుక సత్యాగ్రహ దీక్ష చేపట్టారు మూడవరోజు కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ ఆఫీస్ కు వెళ్లకుండా కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, ఎరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను అధికారులు గృహ నిర్బంధం చేశారు.

సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, చౌటపల్లి గ్రామానికి చెందిన పల్లెపోగు సరాజ్ కుమార్ అగర్వాల్ విజయ్ S/O. కృపాకరరావు అను నేను చౌటపల్లి గ్రామం నుండి జుజ్జూరు గ్రామంలో గల మీసేవ సెంటర్ వద్దకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నా పదవ తరగతి మార్కుల లిస్టు లాంగ్ మెమో(సెకండరీ స్కూల్ సర్టిఫికేట్) మరియు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు మార్గమధ్యలో జారిపోయినవి. ఎవరికైనా దొరికినచో మాకు గాని, వీరులపాడు పోలీస్ స్టేషన్ నందు అప్పగించ గలరు. ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయగలరు.

పల్లెపోగు సరాజ్ కుమార్ అగర్వాల్ విజయ్
S/o. కృపాకరరావు
చౌటపల్లి గ్రామం, వీరులపాడు మండలం
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెం:8333 919698